# వ్యాసములు - వివరణ - రకములు

వ్యాసములను నాలుగు రకాలుగా విభజించవచ్చు అని సాహితీకారులు చెపుతారు. అవి వరుసగా

- సాహిత్య వ్యాసములు
- శాస్త్రీయ వ్యాసములు
- విషయ ప్రధాన వ్యాసములు
- సమస్యాత్మక వ్యాసములు

మరింత విస్తృతమయిన ఛత్రం క్రిందుగా విభజించాలి అంటే , వ్యాసాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చును

- వృత్తాంత వ్యాసములు
- వర్ణన వ్యాసములు
- వివరణ వ్యాసములు

**వృత్తాంత వ్యాసములు** - దేవతలు, మహానుభావులు, మహనీయులు అయినటువంటి త్రిమూర్తులు, శ్రీకృష్ణుడు, జాతిపిత అయినటువంటి మహాత్మా గాంధీ మొదలయిన వారి వృత్తాంతములను, గొప్ప గొప్ప యుద్ధాల వృత్తాంతములను, వివాహం మొదలయిన శుభకార్యాలకు సంబంధించిన వృత్తాంతములను, పండుగల వృత్తాంతములను, నిజ చరిత్ర కథా వృత్తాంతములను ఈ విభాగంలో చేర్చవచ్చు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**వర్ణన వ్యాసములు**: జంతువులకు సంబంధించిన, నగరాలకు సంబంధించిన, దేశములకు సంబంధించిన, ఆనకట్టలకు సంబంధించిన, పశుపక్ష్యాదులకు సంబంధించిన వ్యాసములు ఈ విభాగంలో చేర్చవచ్చు

**వివరణ వ్యాసములు**: ఏదో ఒక అంశం తీసుకుని, ఆ అంశానికి సంబంధించిన మంచి చెడ్డలు, సాంఘిక, మత విషయాలకు సంబంధించిన , రాజకీయాలకు సంబంధించిన వివరణలను ఈ వ్యాస విభాగంలో చేర్చవచ్చు

వ్యాసము అనే దానికి శైలి - క్రమము అతి ముఖ్యమయినవి అని పెద్దలు చెపుతారు. శైలి అంటే వ్రాసే విధానం. గుర్తు పెట్టుకోవల్సిన విషయం ఏమిటి అంటే ఈ వ్యాసాలు రాసేటప్పుడు - సాధారణ వాడుక భాషనే వాడవలె. సందర్భాన్ని బట్టి సూక్తులు , సుభాషితాలు ఉపయోగించవచ్చు. జాతీయాలు వాడితే ఈ వ్యాసాలను మరింత శోభ చేకూరుతుంది అట. వ్యాసం రాసేటప్పుడు విషయ విభజన చాలా జాగ్రత్తగా చేయవలెను.

ఇప్పుడు వ్యాసంలో ఏ ఏ భాగాలు ఉండాలో ఇప్పుడు చూద్దాము

- శీర్షిక
- ఉపోద్ఘాతము
- వ్యాస చర్చ
- లాభ నష్టాలు
- ఉపసంహారం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శీర్షిక - వ్యాసం పేరు, దానికి సంబంధించిన వివరణ ఈ శీర్షికలో ఉంటుంది, ఉండాలి అట.

ఉపోద్ఘాతము - వ్యాసలో ఏమి రాయాలి అనుకుంటున్నారో , అంటే "విషయం" ఇక్కడ ప్రవేశపెట్టాలి. ఇక్కడే సూక్తులు, సుభాషితాలు చేర్చవలెను అట.

వ్యాస చర్చ - వ్యాసానికి సంబంధించిన చర్చ ఈ భాగంలో ఉండాలి. తన స్వంత అనుభవంతో కూడిన వివరణ ఇక్కడ విశదీకరిస్తే బాగుంటుంది అట.

లాభ నష్టములు: ఈ పైన వివరించిన వ్యాస చర్చ భాగంలోనుండి వచ్చిన సారాంశం ఒక క్రమమయిన పద్ధతిలో వ్రాసి లాభ నష్టాలు విశదీకరించాలి అట

ఉపసంహారం: ఇది వ్యాసానికి ముగింపు కార్యక్రమం లాంటిది అన్న మాట. ఇక్కడ అందరి అభిప్రాయములు కూర్చి వెల్లడించాలి అట.

ఇలా క్రమ పద్ధతిలో రాసిన వ్యాసానికి పాఠకుల స్పందన బాగుంటుంది అని సాహితీ చరిత్రకారులు చెపుతారు

ఈ వ్యాసాల్లో ఇంకో విశేషం ఏమిటి అంటే విరామ చిహ్నాలు అయినటువంటి వాక్యాంశ బిందువు, అర్ధ బిందువు, వ్యాస బిందువు, బిందువు, ప్రశ్నార్ధక చిహ్నం, ఆశ్చర్యార్ధక చిహ్నం, కుండలన, ఉద్ధరణ చిహ్నం, అవగ్రహం, లోప చిహ్నం - మొదలయినవి ఎంత అర్ధవంతంగా, సందర్భానుసారంగా ప్రయోగించగలిగితే , వ్యాసానికి అంత వన్నె వస్తుంది అని పెద్దలు చెపుతారు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అలా పానుగంటి వారు వ్రాసిన "సాక్షి" వ్యాసాలు ఆంధ్ర దేశంలో ఎంత పేరు పొందినాయో మీకు తెలుసు కదా.. ఇంక చెప్పేదే ముంది.

పెద్దలు ఎవరికి అయినా ఈ సంకలనంలో తప్పులు కనపడితే సరిదిద్దమని విన్నపము.

మీ వంశీ

Keywords: vyAsam, vyAsAlu, telugu vyAsamulu, pAnuganTi, sAkshi vyAsam, SIrshika, SIrshika, upOdghAtamu, vyAsa charka, lAbha nashTAlu, upasamhAram, sAhitya vyAsamulu, SAstrIya vyAsamulu, vishaya pradhAna vyAsamulu, samasyAtmaka vyAsamulu



PDF created with pdfFactory trial version www.pdffactory.com